A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 161 బుధవారం 10 జనవరి 2024 పేజీలు 4. వేల :4 /

## మంత్రి ఆదిమూలపు సురేశ్ ఎస్సీ కాదంటూ ఫిర్యాదు




ఏపీ మంత్రి ఆదిమూలపు సురేశ్ పై ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు అందింది. సురేశ్ ఎస్సీ కాదంటూ మార్కాపురంకు చెందిన ఇమ్మాన్యుయేల్ అనే వ్యక్తి గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేశారు. ఆదిమూలపు సురేశ్ తల్లిదండ్రులు జెడ్పీ హైస్కూల్లో హెడ్మాస్టర్లుగా పని చేసి రిటైర్ అయ్యారని ఫిర్యాదులో ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత బీసీ (సీ) కేటగిరీ కింద క్రిస్టియన్ కోటాలో శ్రీరాయలసీమ క్రిస్టియన్ మైనార్టీ కాలేజీని ఏర్పాటు చేశారని చెప్పారు. దీని ప్రకారం సురేశ్ కూడా బీసీ (సీ) కిందకు వస్తారని తెలిపారు. తన ఫిర్యాదుపై విచారణ జరిపి... సురేశ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. జగన్ కేబినెట్ లో ఎస్సీ కోటాలోనే సురేశ్ మంత్రిగా ఉన్నారు. ఎన్నికలకు ముందు ఆయన ఎస్సీ కాదంటూ ఆరోపణలు రావడం ఆసక్తికరంగా మారిందిఅ

## రాష్ట్రంలో టిడిపి మళ్లీ ప్రభంజనం

# సృష్టించడం ఖాయం.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జనవరి 09:
తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా.. అని పిలుపు ఇవ్వగానే నంద్యాల పార్లమెంట్ నడుం బిగించిందని%ొ"% ఆళ్లగడ్డ అదరగొట్టిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆళ్లగడ్డ పట్టణంలోని భూమా ఘాట్ సమీపంలో సాయంత్రం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తనకు మళ్లీ పాత రోజులు గుర్తొస్తున్నాయని.. రాష్ట్రంలో మళ్లీ తిరుగులేని మెజారిటీతో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని పేర్కొన్నారు.



## కాళేశ్వరంపై విజిలెన్స్ తనిఖీలు...

# పలు రికార్డులు స్వాధీనం

**-కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అంటూ ఆరోపణలు**

**- విచారణ జరిపిస్తామని అసెంబ్లీలో ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి**

**- పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం**

ఇంజినీరింగ్ అద్భుతం అని గత ప్రభుత్వం పేర్కొన్న కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందన్న ఆరోపణలు రావడం తెలిసిందే. కాళేశ్వరం వ్యవహారంలో నిగ్గు తేల్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కారు సిద్ధమైంది. ఇటీవల అసెంబ్లీలోనూ సీఎం రేవంత్ రెడ్డి దీనిపై ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగం నేడు తనిఖీలు చేపట్టింది. ఈ తనిఖీల్లో 10 విజిలెన్స్, ఇంజినీరింగ్ బృందాలు పాల్గొన్నాయి. హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని జలసౌధ భవనంలో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ కార్పొరేషన్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టిన విజిలెన్స్ అధికారులు ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్ రావు కార్యాలయంలోనూ తనిఖీలు చేపట్టారు. కరీంనగర్ ఎల్ఎండీలోని నీటి పారుదల శాఖ కార్యాలయంలో తనిఖీలు చేసి కాళేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టుల ఫైళ్లను పరిశీలించారు. జయశంకర్ జిల్లాలోని మహాదేవ్ పూర్ ఇరిగేషన్ డివిజన్ కార్యాలయాల్లోనూ విజిలెన్స్ తనిఖీలు జరిగాయి. ఈ తనిఖీల్లో మేడిగడ్డ, కన్నెపల్లి పంప్ హౌస్ కు చెందిన ఫైళ్లను పరిశీలించారు



## విధేయతతో ఉండండి..

# దూకుడు వద్దు

**- మంత్రులకు మోదీ సూచనలు**

ఇంటర్నెట్ డెస్క్: ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య ఆలయంలో రాముడి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ సమయంలో మంత్రులకు ప్రధాని మోదీ పలు కీలక సూచనలు చేశారని తెలుస్తోంది. గత కేబినెట్ సమావేశంలో ఈ ప్రస్తావన వచ్చిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. మంత్రులంతా విధేయతా, భక్తిభావంతో మసలుకోవాలని, దుందుడుకు ప్రవర్తనకు దూరంగా సంయమనంతో వ్యవహరించాలని మోదీ పేర్కొన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం వేళ.. ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరించారు. పార్టీ గౌరవం ఇనుమడింపజేసేలా నడుచుకోవాలన్నారు. తమ నియోజకవర్గాల్లో సామరస్యపూరిత వాతావరణానికి ఎలాంటి విఘాతం కలగకుండా చూసుకోవాలని కోరారు. రామాలయ ప్రారంభోత్సవం తర్వాత తమ నియోజకవర్గాలకు చెందిన ప్రజలు అయోధ్యను సందర్శించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రులకు సూచించారు. జనవరి 22న అయోధ్య భవ్య రామమందిరంలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠాపన జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ తో పాటు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు, వేలాది మంది సాధువులు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో భక్తులు తరలిరానున్నారు. అందుకోసం అధికారులు తగిన ఏర్పాటు చేస్తున్నారు.



# మల్లన్న భక్తుల సేవకే పెద్దపీట.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం జనవరి 09:

శ్రీశైల క్షేత్రానికి వచ్చే మల్లన్న భక్తుల సేవకు పెద్దపీట వేస్తున్నట్లు దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణి రెడ్డి చెప్పారు. ఇందుకోసం చేపట్టిన కీలక అభివృద్ధి పనులకు ఆమోదం తెలుపుతున్నట్లు తెలిపారు. మంగళవారం ఛైర్మన్ అధ్యక్షతన ఈఓ పెద్దిరాజు సమక్షంలో జరిగిన ట్రస్ట్‌బోర్డ్ సమావేశంలో దేవస్థానం అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. క్షేత్ర పరిధిలో రూ. కోట్లతో చేపట్టవలసిన పనుల్లో చేపట్టాల్సిన 59 ప్రధాన అంశాల్లో 57 అంశాలకు ఆమోదం తెలిపినట్లు చక్రపాణి రెడ్డి తెలిపారు.

ప్రణాళిక ప్రకారం జరగవలసిన పనుల్లో ఎటువంటి అలసత్వం వహించకుండా భక్తులకు వీలైనంత త్వరగా సౌకర్యాలను కల్పించాలని అధికారులను రెడ్డివారి చక్రపాణి రెడ్డి సూచించారు. సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టేలా నూతన నమూనా భవనం, రోడ్ల విస్తరణ, ల్యాండ్‌స్కేపింగ్, కళామందిరం, సప్త గోకులం, విద్యుదీపాలంకరణతోపాటు వాటి నిర్వహణ, అధునాతన ప్రసార వ్యవస్థ సామాగ్రి, ఎల్ఈడీ లైట్లు, సీసీ కెమెరాల కొనుగోలు నిర్వహణ, రుద్రపార్కు, రింగ్ రోడ్డ్ పరిధిలో పలుచోట్ల ఫెన్సింగ్ పనులు చేపట్టాల్సి ఉందన్నారు.

ఇక శ్రీశైల మార్గాన్ని గుర్తించేలా కల్వకుర్తి అచ్చంపేట్ ప్రాంతాల్లో ఆర్‌సీసీ ముఖద్వారాల నిర్మాణం, నూతన ఏటీఎంలు, అన్నప్రసాద వితరణ కేంద్రాల్లో సౌకర్యాలు వంటి అభివృద్ధి పనులను చేపడతామని రెడ్డివారి చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఈఈ రామకృష్ణ, ఏసీ వెంకటేష్, మురళీధర్‌రెడ్డి, ఏఈవోలు ఫణిధర ప్రసాద్, మోహన్, హరిదాసు, ధర్మకర్తల మండలి సభ్యులు విరూపాక్షయ్య, సుజాతమ్మ, విజయలక్ష్మి, రామేశ్వరి, హనుమంతునాయక్, మధుసూదన్‌రెడ్డి, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి నడకదారిలో వచ్చే భక్తులకు మార్గదర్శకంగా ఉండేలా ఏపీ మెడిసెనల్ అండ్ అరోమ్యాటిక్ ప్లాంట్ బోర్డ్ సీఈవో కొమ్మంటి అశోక్ కుమార్ రచించిన శ్రీశైల యాత్ర గ్రంథాన్ని ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఈఓ పెద్దిరాజు ఆవిష్కరించారు. 2008లో తెలుగులో రచించిన ఈ గ్రంథాన్ని కన్నడ భాషలో అనువదించినట్లు ఈవో తెలిపారు. నాగలూటి వీరభద్రస్వామి, దామెర్లకుంట, పెద్దచెరువు, మఠంబావి, భీముని కొలను, కైలాసద్వారం తదితర ప్రదేశాల గురించి విపులీకరించిన ఈ గ్రంథం యాత్రికులకు క్షేత్ర వైభవాన్ని మరింత చాటేలా ఉందని ఛైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి అన్నారు.



# అయోధ్య ఈవెంట్ ఓ జిమ్మిక్ షో

**-మమతా బెనర్జీ**



జోయ్‌నగర్: అయోధ్యలో జరగనున్న రామ మందిర ప్రారంభోత్సవ ఈవెంట్ ఓ జిమ్మిక్ షో అని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ(%మీుఎఝు దీుఅవతీయవవ%) అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీ ఆ షో చేపడుతున్నట్లు ఆమె ఆరోపించారు. సౌత్ 24 పారగనాస్ జిల్లాలోని జోయ్‌నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. ఇతర వర్గాలను వేరు చేసి నిర్వహించే పండుగలకు మద్దతు ఇవ్వబోనని తెలిపారు. మతం ఆధారంగా ప్రజల్ని విభజించడాన్ని తాను నమ్మబోనని చెప్పారు. అన్ని వర్గాలను కలిసి ముందుకు నడిపే పండుగలను, ఐక్యత మాత్రమే తాను నమ్ముతానని తెలిపారు. కోర్టు ఆదేశాల ప్రకారమే బీజేపీ అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించిందని, కానీ లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆలయాన్ని ఓపెన్ చేయడం ఓ జిమ్మిక్ షో అని మమతా విమర్శించారు. జనవరి 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట జరగనున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి సుమారు ఏడు వేల మంది ప్రముఖుల్ని ఆహ్వానిస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ ద్వారా 9లక్షల5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 09:
నంద్యాల నియోజకవర్గం సంబంధించి వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి చేతుల మీదుగా 9లక్షల 5వేల రూపాయల విలువగల చెక్ లను లబ్ధిదారులకు అందజేశారు. ఇందులో 5 లక్షలా 30వేల రూపాయలు సారంగి సురేఖ అనే వ్యక్తికి సీఎంఆర్ఎఫ్ ఎల్. ఓ.సీ ద్వారా అందజేయడం జరిగింది. మరో నలుగురికి 3లక్షల 75వేల విలవగల చెక్ లను అందజేశారు. ఈ మేరకు లబ్దిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి, ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆర్యోశ్రీ పథకంలోకి రానటువంటి రోగాలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ కింద కేవలం వెయ్యి రోగాలకు మాత్రమే వైద్య సేవలను వర్తింపజేసేవారని, నేడు వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మనసున్న ముఖ్యమంత్రి పేదల జీవితాలను బాగుపరిచేందుకు 3వేల500పైగా ఉన్న రోగాలకు ఆరోగ్యశ్రీ క్రింద ఉచిత వైద్యం, ఆపరేషన్లను చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద రాని రోగాలకు చికిత్స పొందలేని పేదలైన వారికి ఆర్థిక సాయం అందించి వారి జీవితాలను మెరుగు పరుస్తున్న సీఎం. జగన్ మోహన్రెడ్డికి నంద్యాల నియోజకవర్గ ప్రజల తరుపున లబ్ధిదారుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.





# విశ్వహిందూ పరిషత్ భవనానికి 1 లక్షరూపాయలు విరాళం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 09:
నంద్యాల పట్టణంలో విశ్వహిందూ పరిషత్ భవనానికి 1 లక్ష రూపాయల విరాళాన్ని నంద్యాల బీజేపీ కన్వీనర్ అభిరుచి మదు అందించారు. టెక్కే సమీపంలోని భరత మాత గుడి సమీపంలో నిర్మాణంలో వున్న విశ్వ హిందూ పరిషత్ భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భవన నిర్మాణానికి తన వంతు సహకారం విరాళాన్ని అందించారు. హిందువులు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి ఇబ్బందులు వుండేవి. విశ్వహిందూ, బజరంగ దల్ అధ్వర్యంలో భవన నిర్మాణం చేపట్టారు. తన వంతు సహాయంగా లక్ష రూపాయల నగదును విశ్వహిందూ,భజరంగ్ దళ్ సభ్యులకు అందజేశారు.?

# నిత్యావసర వస్తువుల పంపిణీని వేగవంతం చేయండి.

## -స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ పూర్తి చేయండి.

## -అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 09:
రానున్న సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర వస్తువులు పెండింగ్ లేకుండా కార్డుదారులకు సరఫరా చేయాలని పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సివిల్ సప్లైస్ డిప్యూటీ తాసిల్దార్లను ఆదేశించారు. మంగళవారం జేసీ చాంబర్ లో రీ సర్వే, స్టోన్ ప్లాంటేషన్, అసైన్డ్ భూముల విచారణ తదితర అంశాలపై మండల తాసిల్దారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న భూహక్కు – భూ రక్ష పథకం కింద రీ సర్వే చేపట్టిన గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రీసెర్వే ప్రక్రియకు సంబంధించి అన్ని పనులు ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం రీ సర్వే జరుగుతున్న 15 గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ ఈనెల 12వతేదీ లోపు పూర్తి కావాలన్నారు. వీఆర్వో, తాసిల్దార్, ఆర్డీఓ లాగిన్ లలో ఉన్న ఇనాం భూములు, అసైన్డ్ భూములకు సంబంధించి పెండింగ్లో ఉన్న అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పనుల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ అవుతున్న నిత్యావసర వస్తువుల విధానాన్ని డిప్యూటీ తాసిల్దార్లు తనిఖీలు నిర్వహించి సంక్రాంతి పండగ లోపు అన్ని వస్తువులు కార్డుదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని జెసి ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటరాముడు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# గోశాల కు 20 వేలు విరాళం.

## -గోమాతను పూజిస్తే సకల సంపదలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 09:
దేశంలో ప్రతి ఒక్కరూ గోమాతను పూజిస్తే సకల సంపదలు కలుగుతాయని ఆర్య వైశ్య యువ నాయకులు గోళ్ల రాజేష్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణం స్టేట్ బ్యాంక్ కాలనీలో ఉన్న గోశాల ను సందర్శించారు. గోశాలలో ఉన్న గోవుల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. గోమాత ల దానాకు తనవంతు సహాయంగా 20 వేలు విరాళం గోశాల నిర్వాహకులు బసవరాజు కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అందరూ గోమాతను పూజిస్తారు అన్నారు. గోమాతను పూజించేవారికి సకల సంపదలు కలుగుతాయని అన్నారు. పూర్వకాలం నుంచి నేటి వరకు గోమాత దైవంగా భావిస్తారని అన్నారు. ఆవు పాలు,అవు నెయ్యి, తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగా ఎంతో ఉపయోగం అన్నారు. దేవుడి దయవల్ల సేవాకార్యక్రమాలు చేసే శక్తిఇచ్చారన్నారు. వికలాంగులకు,అన్నదానానికి,గోశాల కు విరాళం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గోమాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని అన్నారు.



# చంద్రబాబుకు స్వాగతం పలికిన గుంటుపల్లి హరిబాబు.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జనవరి 09:
మంగళవారం నాడు నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం నందు జరుగుతున్న తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా బహిరంగ సభకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు టిడిపి తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటుపల్లి హరిబాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం రా కదలిరా బహిరంగ సభలో పాల్గొనడం జరిగింది.



# చంద్రబాబుకు స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే భూమా.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జనవరి 09:
నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గం నందు రా కదలిరా బహిరంగ సభ కి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికిన నంద్యాల టీడీపీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి.



# గడప గడపలో ఆప్యాయత.. ఆశీర్వాదం. ప్రజల నుంచి ఎమ్మెల్యే శిల్పారవికి అపూర్వ స్వాగతం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 09:
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 25 వార్డు సాయిబాబా నగర్ లో కౌన్సిలర్ కృష్ణమోహన్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పాల్గొన్నారు ఎమ్మెల్యేకు ప్రతి ఇంటి వద్ద ప్రజల నుంచి అపూర్వ ఆప్యాయత దక్కుతోంది. ప్రభుత్వం అందించే పథకాల వివరాలు తెలుసుకుంటున్నందుకు స్థానిక ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మా సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, మీకు మా ఆశీస్సులు ఉంటాయని దీవిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల తీరును తెలుసుకునే కొత్త ఒరవడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇప్పటివరకు నంద్యాల నియోజకవర్గంలో ఎన్నడూ జరగనంత అభివృద్ధి జరిగిందని తెలుగుదేశం నాయకులు ఎలక్షన్ సమయంలో మాత్రమే ప్రజలు గుర్తొస్తారని జగనన్న చేసిన సంక్షేమ అభివృద్ధి ప్రజల ముందర కనిపిస్తుందని తెలుగుదేశం నాయకులు గతంలో అభివృద్ధిని గాలికి వదిలేసివారి కార్యకర్తలు వారు జోబులు నింపుకోవడానికి సరిపోయిందని వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ విద్యా వైద్యానికి పెద్ద పీట వేస్తున్న గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు నంద్యాలలో మరోసారి తెలుగుదేశం జెండా కనుమరుగైపోతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వార్డు వైసిపి నాయకులు రాగిపోగు శ్రీనివాసులు, మౌలాలి, దస్తగిరి, కబీర్ బ్రదర్స్, కాసిం, హిద్దైతుల్లా, రమేష్ ,సల్మాన్, శ్రీను, లక్ష్మీనారాయణ ,దస్తగిరి, షేక్షావలి, బాలాజీ,వైఎస్ఆర్సిపి కౌన్సిలర్స్ శాదిక్, షహనాజ్, శోభారాణి, చంద్రశేఖర్ రెడ్డి ,జెసిఎస్ కన్వీనర్ దాల్మిల్ అమీర్, లక్ష్మీనారాయణ ,కిరణ్ కుమార్ పార్దుడు, ఆంజనేయులు, జలీల్ భాషా, చింత శ్రీనివాసులు ,శంకర్ నాయక్, రెవిన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది వార్డు వాలంటరీలు పాల్గొన్నారు.




# నేటి నుంచి గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు.

దేవీపట్నం:–
అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీపట్నం మండలం,దేవారం గ్రామపంచాయతీ,పోతవరం గ్రామంలో ఈ రోజు దేవీపట్నం మండలం వైయస్సార్ సిపి పార్టీ యూత్ కన్వీనర్ శరభవారం/దేవారం ఎంపిటిసి తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ.... వానకాలం సీజనులో గోజాతి,గేదె జాతి పశువులకు గాలికుంటు వ్యాధి సోకే అవకాశం ఉండడంతో ఆ వ్యాధి నివారణకు చేపట్టాలి అన్నారు. అలాగే గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో తీవ్ర జ్వరం,కలిగిట్టల మధ్య పగుళ్లు,నోట్లో పుండ్లు పడడం,నీరసించిపోవడం,పాలు దిగుబడి తగ్గిపోవడం,పని సామర్థ్యం తగ్గిపోవడం జరుగుతుంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో ఐదు శాతం చనిపోవడంతో ఆర్థికంగా రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు సార్లు ఉచితంగా టీకాలు అందిస్తున్నది. టీకాలను ఉచితంగా అందించడం పై పశువుల యజమానులు హార్షం వ్యక్తం చేస్తున్నారు పశువుల్లో వస్తున్న వ్యాధుల నివారణకు ఏర్పాటు చేస్తున్నా గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని పశువుల యజమానులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్,,ఏ. రేవంత్ ఆర్.బి.కే స్టాఫ్స్ వార్డ్ నెంబర్ కలుం వెంకన్న దొర. మాజీ వార్డ్ నెంబర్ కొమరం పెద్దబ్బాయి దొర రైతులు పాల్గొన్నారు.

# 'శ్రీ రామకృష్ణ విద్యాసంస్థలలో సంక్రాంతి' సంబరాలు.







ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 09:
శ్రీ రామకృష్ణ డిగ్రీ మరియు పీ.జీ కళాశాల నందు శనివారం నాడు అనగా 6వ తారీకు నాడు సంక్రాంతి ముందుగానే విచేసిందా అన్నట్టు సంబరాలు ఘనంగా జరిపారు. సంబరాలకు ముఖ్య అతిథులుగా చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి గారు ఎస్టేట్ మేనేజర్ ప్రగతి రెడ్డి గారు, ప్రిన్సిపల్ సుబ్బయ్య గారు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హాజరయ్యారు.సంబరాలలో భాగంగా ముందుగా విద్యార్థులను ప్రోత్సహించడానికి ముగ్గుల పోటీలను మరియు గాలిపటం చేసే పోటీలను నిర్వహించడం జరిగింది ముగ్గుల పోటీలలో దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొని 25 రకాల ముగ్గులతో పోటీపడ్డారు మరియు గాలిపటాల పోటీలో 20 మంది విద్యార్థుల రంగు రాగుల గాలిపటాల ప్రదర్శన జరిగినది అందులో పాల్గొన్న విద్యార్థుల ప్రోతహించడానికి 4 విభాగాలలో బహుమతులు ఇవ్వడం జరిగింది.ముగ్గు అనగానే గుర్తు వచ్చేది మహిళలు కానీ శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల నందు లింగ భేదాలు లేకుండా అబ్బాయిలు కూడా ప్రేరణ పొంది ముగ్గుల పోటీలో పాల్గొని, ముగ్గులు ఆడవారికే అంకితం అనే ఒక అభిప్రాయాన్ని తుడిచేసారు.మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.అబ్బాయిలు పతంగులను చేసి ఎగురవేశారు. తరువాత అందరూ కలిసి భోగి మంటలు, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సంప్రదాయ బాధంగా పొంగలిని చేయదానిని స్వీకరించడం సంబరాలకు ఒక అందంగా నిలిచింది.

# భవనాసి జ్యువెలర్స్ ఆధ్వర్యంలో వంటల పోటీలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 09: శ్రీమతి కశెట్టి సుబ్బమ్మ మరియు బాలాజీ మర్చంట్స్ కమిటీ కళ్యాణ మండపం ఆధ్వర్యంలో వంటల పోటీలు భవనాశి జూవెలర్స్ వారి సహకారంతో నిర్వహించడం జరిగినది 50 మంది మహిళలు వారి ఇంటి దగ్గరనే వంటలు తయారు చేసి ఇక్కడ ప్రదర్శింటం జరిగినది. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతలుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ వసుధ పట్టణంలో ప్రముఖ బేకర్స్ పార్క్ అధినేత సవ్వ మనోహర్ రెడ్డి న్యాయ నిర్ణీతలుగా నిర్వహించడం జరిగినది. ప్రతిమ ద్వితీయ తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతులను భవనాసి జువెలర్స్ వారి సహకారంతో మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ప్రోత్సాహ బహుమతులను కూడా నంద్యాల డిస్ట్రిబూటర్స్ అసోసియేషన్ వారి సహకారంతో ఇవ్వడం జరిగినది శ్రీమతి కశెట్టి సుబ్బమ్మ మరియు బాలాజీ మర్చంట్స్ కమిటీ కళ్యాణ మండపం ఆధ్వర్యంలో వంటల పోటీలు భవనాశి జువెలర్స్ వారి సహకారంతో నిర్వహించడం జరిగినది. 50 మంది మహిళలు వారి ఇంటి దగ్గరనే వంటలు తయారు చేసి ఇక్కడ ప్రదర్శింటం జరిగినది. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతలుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి రవికృష్ణ నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ వసుధ పట్టణంలో ప్రముఖ బేకర్స్ పార్క్ అధినేత సవ్వ మనోహర్ రెడ్డి గారు న్యాయ నిర్ణీతలుగా నిర్వహించడం జరిగినది. ప్రతిమ ద్వితీయ తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతులను భవనాసి జువెలర్స్ వారి సహకారంతో మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ప్రోత్సాహ బహుమతులను కూడా నంద్యాల డిస్ట్రిబూటర్స్ అసోసియేషన్ వారి సహకారంతో ఇవ్వడం జరిగినది1వ విజయలక్ష్మి,2వ లక్ష్మీహారిక,3వ హర్షిత, ప్రోత్సాహక బహుమతులు



భావన, శ్రీదేవి, మల్లికా, లాస్య ప్రియ ఈ కార్యక్రమానికి కమిటీ అధ్యక్షులు కసెట్టి కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు కసెట్టి చంద్రశేఖర్ కార్యదర్శి నారాయణ శ్రీనివాస కుమార్ కమిటీ సభ్యులు మలిపెద్ది శ్రీకాంత్ చంద్రమౌళి నల్లగట్ల నరసింహారావు కూరాకు కృష్ణమూర్తి సుబ్రహ్మణ్యం చరణ్ దాస్ గుప్తా మహిళా మండలి సభ్యులు లెగిసెట్టి భారతి కూరాకు వాసవి చాటకొండ గీత మల్లిక శిల్ప, నాగ లీల తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులు ఏడవ రోజు నిర్వహిస్తున్న సమ్మె



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 09:
మున్సిపల్ పారిశుద్ధ్య కాంటాక్ట్ కార్మికులు ఏడవ రోజు నిర్వహిస్తున్న జైల్ బరో కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి సుంకయ్య సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోట రాముడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు మహానంది సిపిఐ నాయకులు సామెల్ మద్దతు తెలపడం జరిగింది.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ ఇప్పటికి ఏడు రోజుల నుండి మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి సమ్మె నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని అన్నారు కార్మికుల ఓట్లతో అధికారం లేకొచ్చి ఇప్పుడు కార్మికులను విస్మరించడం మంచిది కాదని అన్నారు గతంలో పాదయాత్రలో అధికారంలో లేనప్పుడు టిడిపి ప్రభుత్వం పై విరుచుకుపడి మున్సిపల్ కార్మికులకు ఎంత ఇచ్చిన తక్కువ అని వాళ్ళని వెంటనే పర్మినెంట్ చేయాలని నేను అధికారంలోకి వచ్చిన వెంటనే పర్మిట్ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు పర్మినెంట్ కాదు కదా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వమంటే కూడా జగన్మోహన్ రెడ్డికి చేతులు రావడంలేదని అన్నారు ఏడవ రోజు మున్సిపల్ కార్మికులు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర నిర్వహిస్తున్న జైల్ బరో కార్యక్రమానికి మద్దతు తెలిపి ప్రత్యక్షంగా పాల్గొనడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీనివాసులు, భూమన శ్రీనివాసులు మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు రంజిత్ ప్రతాప్ ఓబులేష్ శివ రాముడు మద్దయ్య మద్దిలేటి తోపాటు మున్సిపల్ పారిశుద్ధ కాంటాడు కార్మికులు మొత్తం పాల్గొనడం జరిగింది.

# వేతనాలనైనా పెంచండి లేదా జైల్లోనైనా పెట్టండి.

## -29వ రోజు సమ్మెలో భాగంగా జైల్ బరో కార్యక్రమం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 09:
డోన్ పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె 29వ రోజు మంగళవారం కొనసాగింది.స్థానిక పాత బస్టాండ్ నందు గంటసేపు రాస్తారోకో నిర్వహించిన అనంతరం పాత బస్టాండ్ నుండి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి పోలీస్ స్టేషన్ ఎదుట కొద్దిసేపు బైఠాయించిన అనంతరం పోలీస్ స్టేషన్ గేట్లను తోసుకొని లోపలికి వెళ్లి వేతనాలనైనా పెంచండి లేదా జైల్లోనైనా పెట్టండి అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మాణిక్యం శెట్టి అంగన్వాడీలకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం,మండల,పట్టణ అధ్యక్షులు పి. రామాంజనేయులు,నక్కి శ్రీకాంత్,అంగన్వాడి యూనియన్ నాయకురాళ్లు సులోచన,రహమద్ బి, సుమలత,నాగలక్ష్మి,గుల్జార్ బి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 29 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సమ్మెను ఏ విధంగానైనా విచ్చినం చేయాలని ప్రభుత్వం చేయని ప్రయత్నం అంటూ ఏమీ లేదని ప్రభుత్వం కుటీల ప్రయత్నాలకు అంగన్వాడీలు లొంగక పోవడంతో దిక్కుతోచని ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని తెచ్చి జైళ్లలో పెడతామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నదని ప్రభుత్వ బెదిరింపులకు భయపడబోమంటూ వేతనాలనైనా పెంచండి లేదా జైల్లోనైనా పెట్టండి అంటూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జైల్ బరో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. 15 రోజులుగా నిరవధిక సమ్మెలో ఉన్న మున్సిపల్ కార్మికులు కూడా జైల్ బరో కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప,ఉపాధ్యక్షులు పెద్ద ఎల్లయ్య, ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి అక్బర్ బాషా, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నక్కీ హరి,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు మహబూబ్ బాషా,అశోక్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు అల్లా ప్రకాష్ లు పాల్గొని మాట్లాడారు.ఆదిలక్ష్మి, సంతోషి,శోభ,వరలక్ష్మి, సుబ్బలక్ష్మి,జ్యోతి,వెంకటలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంకల్పయాత్ర 5సంపత్సరాల వేడుకలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 09:
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్రను ప్రారంభించి 5 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా రాష్ట్రంలో వైఎస్సార్సీపీ నాయకులు, పార్టీశ్రేణులు సంబరాలు నిర్వహిస్తున్నారు. నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంకల్పయాత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డా. రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేక్ కట్ చేసి నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తల మధ్య వేడుకచేశారు. అలాగే పట్టణంలోని వైఎస్సార్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నాడు చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర 5సంవత్సరాలు పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సీఎం జగన్ మోహన్రెడ్డి సంకల్పయాత్ర ద్వారా ప్రజల కష్టాలను, కడగండ్లను దగ్గర నుండి చూసి వారికి అండగా నిలిచి జీవితాల్లో వెలుగులు నింపేందుకు నవరత్నాలను అమలు చేశారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలనే కాకుండా అనేక హామీలను తూచాతప్పకుండా అందించారన్నారు. అలాగే రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశారన్నారు. సామాజిక సాధికారత సాధించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రజలు అండగా నిలవాలని రానున్న ఎన్నికల్లో సీఎంగా జగనన్నను గెలిపించేందుకు ప్రజల ఆశీర్వాదాలు అందించాలని అలాగే నంద్యాలలో తనను గెలిపించాలని కోరారు. నాయకులు...పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# తు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన బొల్లా



శావల్యాపురం
శావల్యాపురం గ్రామం నందు రైతు భరోసా కేంద్రం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడుఅనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వైయస్సార్ పెన్షన్ కానుక ద్వారా అర్హులైన వారికి, అలాగే శావల్యాపురం మండలం తరపున నూతనంగా మంజూరైన 107 మందికి 3వేల రూపాయల పింఛన్లు లను పంపిణీ చేసిన శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడుఅనంతరం గ్రామంలో నూతనంగా 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజ్ కు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

# నేషనల్ క్రికెట్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ తరుపున వాగ్దేవి విద్యార్థి ప్రాతినిధ్యం

నరసరావుపేట
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు డిసెంబర్ 6 నుండి 8 వ తేది వరకు డియస్ఏ స్టేడియం నర్సరావుపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలలో గుంటూరు జిల్లా జట్టు తరుపున వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థి ఎస్.కె హుస్సేన్ మహీఫ్ పాల్గొన్నారని ప్రిన్సిపల్ ఓగూరి నాగేశ్వరరావు తెలిపారు, కావున జనవరి 14 వ తేదిన బీహార్ లో జరగబోవు నేషనల్ మీట్ కి ఆంధ్రప్రదేశ్ టీమ్ తరుపున ప్రాతినిధ్యం వహిస్తారని కళాశాల సెక్రటరి %౦% కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం క్రిష్ణారావు, పి.వి అచ్యుతరావు ఫిజికల్ డైరెక్టర్ రాయల అంజనేయులు మరియు అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

# ఎస్మా చట్టం రద్దు చేయాలంటూ వినతిపత్రం

గిద్దలూరు,
ప్రకాశం జిల్లా గిద్దలూరులో అంగన్వాడి కార్యకర్తలు 29 రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్నారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని నిరసన కార్యక్రమాలు చేస్తుండగా విధులకు హాజరుకావాలని ప్రభుత్వం ఏస్మా చట్టం ప్రయోగించింది. దీంతో అంగన్వాడీ కార్యకర్తలు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో చట్టం తమపై ప్రయోగించడం దారుణమని తక్షణమే రద్దు చేయాలని మంగళవారం తహశీల్దార్ కు అంగన్వాడీలు వినతి పత్రాన్ని సమర్పించారు.



# రాష్ట్రంలో టిడిపి మళ్లీ ప్రభంజనం సృష్టించడం ఖాయం.





నంద్యాల జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు బావుటా ఎగురవేస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి గురించి ఆయన వివరించారు. ఈరోజు ఆళ్లగడ్డ వాసులకు జాతీయ రహదారిని తమ ప్రభుత్వం హయాంలోనే మంజూరు చేయించి పూర్తి చేయగలిగామని చంద్రబాబు పేర్కొన్నారు. తమ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని ఆయన పేర్కొన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టును తెచ్చి రాయలసీమకు సాగునీరు అందించిన ఘనత నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు దే నన్నారు. ఆయన ఒక యుగపురుషుడని కొనియాడారు. కర్నూలు సమీపంలోనీ ఓర్వకల్లు జాతీయ విమానాశ్రయాన్ని తీసుకువచ్చిన ఘనత కూడా తమదేనన్నారు. ముచ్చుమర్రి పులకుర్తి ఓర్వకల్లు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పూర్తి చేస్తామని, తమ అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని చంద్రబాబునాయుడు ప్రకటించారు. అంగన్వాడీలను ఆదుకుంటామని ఈ ప్రభుత్వం వారిపై ఏస్మా చట్టాలను ప్రయోగించడం సిగ్గు చేటు అయిన విషయమని ఆయన పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ప్రజల జోరుకు వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయం. ఈ జన సునామీ చూసి తాడేపల్లి పిల్లి వణుకుతుంది. నంద్యాల జిల్లాలో అన్ని సీట్లు గెలవబోతున్నాం,ఐదేళ్ల వైసీపీ పాలనలో యువత నిరుద్యోగులుగా మారారు, వైసీపీ పాలనలో రాష్ట్రం ధ్వంసమైంది. ఈ రాష్ట్రానికి మళ్లీ స్వర్ణయుగం రావాలి రాతియుగం వైపు వెళ్తారా? స్వర్ణయుగం కోసం నాతో వస్తారా? అనర్హులను అందలం ఎక్కించి అనేక బాధలు పడుతున్నాం. భస్మాసురుడి లాంటి నేతను తెచ్చుకుని కష్టాలు పడుతున్నాం. ఒక్క ఛాన్స్ అంటే అందరూ నమ్మి జగన్?కు ఓటేశారు - జగన్?కు తెలిసింది.. రద్దులు, కూల్చివేతలు, దాడులు, కేసులే - ఒక్కసారే అని కరెంట్ తీగలు పట్టుకుంటే షాక్ తప్పదు. నందికొట్కూరుకు రూ.650 కోట్లతో మెగా సీడ్ పార్క్ తేవాలనుకున్నాం. ఎమ్మిగనూరులో టెక్స్ టైల్ పార్కును అటకెక్కించారు . ఓర్వకల్లుకు 15 నెలల్లో విమానాశ్రయం తెచ్చాం. 6 వేల మెగావాట్లతో సోలార్ పార్క్ తెచ్చేందుకు ప్రయత్నించాం . రాయలసీమలో అన్ని వనరులు ఉన్నాయి. రాయలసీమలో నీటిపారుదల ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ -రాయలసీమలో నీరు ఉంటే రతనాలు పండుతాయి. రాయలసీమను హార్టీకల్చర్ హబ్?గా చేసేందుకు ప్రయత్నించాం. రాయలసీమ వనరులు వాడుకుంటే బయటకు వెళ్లి పనిచేసే అవసరం లేదు. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి పనిచేసేలా చేస్తాం. అవుకు టన్నెల్?ను మేమే పూర్తి చేశాం. మేం వచ్చిన ఏడాదిలోగా అలగనూరుకు మరమ్మతులు చేస్తాం,అంగళ్లలో ఉన్నప్పుడు నాపైనే హత్యాయత్నం కేసు పెట్టారు. జగన్ వచ్చాక రాయలసీమకు ఒక్క ప్రాజెక్టు వచ్చిందా? - ప్రాజెక్టులకు మేం ఖర్చు చేసిన దాంట్లో 20 శాతం కూడా జగన్ ఖర్చు చేయలేదు. రాయలసీమ ద్రోహి..జగన్ ముచ్చుమర్రి ఎత్రిపోతల పనులు చేసింది మేమే, రాయలసీమకు 350 టీఎంసీల నీరు ఇవ్వాలనేది నా లక్ష్యం గోదావరి నీటిని బనకచర్లకు తేవాలనేది నా ఆలోచన నీళ్లు ఉంటే చాలు.. రాయలసీమ రైతులు బంగారం పండిస్తారు. రాయలసీమ రైతులు పండ్ల తోటలు, కూరగాయలు పండించాలి. రాయలసీమకు 90 శాతం రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చింది మేమే వైసీపీ ప్రభుత్వం వచ్చాక హార్టీకల్చర్ సాగు బాగా తగ్గింది మీ భూమి పాస్?బుక్?లో జగన్ బొమ్మ ఎందుకు? మీ భూముల రికార్డులు తారుమారు చేసి అమ్ముకునేందుకు ప్రయత్నం భూహక్కు చట్టం అమలైతే అనేక ఇబ్బందులు వస్తాయి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ అన్నారు. ఇచ్చారా - మెగా డీఎస్?సీ అన్నారు. ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు - ఈ ప్రభుత్వ వేధింపులతో అమరాజా, జాకీ కంపెనీలు పారిపోయాయి. తిరుపతిని ఆటోమొబైల్ హబ్ చేయాలని అనేక కంపెనీలు తెచ్చా - కియా పరిశ్రమను తెచ్చిన ఘనత మాదే యువత భవిష్యత్తుకు నాదీ గ్యారంటీ యువత టీడీపీ-జనసేన జెండా పట్టుకుని ప్రజల్లో చైతన్యం తేవాలి. మీ పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే నాతో కలిసి నడవాలి. నేను అందరివాడిని..అదే నా ప్రత్యేకత - నంద్యాల జిల్లాలో రెడ్లకు ఏమైనా న్యాయం జరిగిందా? వైసీపీ పరిపాలనలో అన్ని ప్రజలు దెబ్బతిన్నారు . ఈ ఐదేళ్లలో మీ జీవతాల్లో ఏదైనా మార్పు వచ్చిందా? - జగన్ మాయ మాటలకు మరోసారి మోసపోయేవారు ఎవరూ లేరు దళితులకు భూములు కొని ఇచ్చాం .ఎస్సీ వర్గీకణ చేసి అందరికీ న్యాయం చేశాం . కేంద్రం కూడా ఇప్పుడు ఎస్సీ వర్గీకరణకు చర్యలు తీసుకుంటోంది. జగన్, షర్మిల గోడవ పడి మాపై విమర్శలు చేస్తున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి నా స్నేహితుడు జగనన్న వదిలిన బాణం ఇప్పుడు ఎక్కడ తిరుగుతోంది? తోడబుట్టిన చెల్లికి ఆస్తి ఇవ్వకుండా గొడవలు పెట్టుకుంటారు తిరిగి మాపై ఆరోపణలు చేస్తున్నారు వివేకాను హత్య చేసి అనేక డ్రామాలు చేసి అనేక డ్రామాలు ఆడారు వివేకా కుమార్తె, సీబీఐ అధికారులపైనా కేసులు పెట్టారు ఆరోపణలు చేసిన రిలయన్స్ కంపెనీ మనిషికే ఎంపీ ఇచ్చారు టీడీపీ అధినేత చంద్రబాబు

చంద్రబాబు వరాల జల్లు

రాష్ట్రంలో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే అభివృద్ధిని పనులను గురించి ఆయన వివరించారు. సిద్దాపురం, మిడుతూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేస్తామని, బనగానపల్లె కోయిలకుంట్ల బైపాస్ రోడ్డు పనులను పూర్తి చేస్తామని, జోలదరాసి రిజర్వాయర్ని పూర్తి చేస్తామని, కర్నూలు ఇండస్ట్రియల్ కారిడార్ గా అభివృద్ధి చేస్తామని, కర్నూలుకు హైకోర్టు బెంచి తీసుకొని వస్తామని, హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేస్తామని, గాలేరు నగరి, ఆర్టీ. ఎస్ కుడి కాలువ ,హెచ్ ఎల్ సి ఆధునికరణ, వుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలను తీసుకొని వస్తామని, నిరుద్యోగ సమస్య నివారణకు మెగా డీఎస్సీ తో పాటు, ఖాళీగా ఉన్న ఉద్యోగాలంటే భర్తీ చేస్తామని ప్రజల హర్షద్వానాల మధ్య మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జిల్లాలోనిఎమ్మెల్యేలు ప్రజాసేవను మరిచి అధికార దాహంతో వ్యవహరిస్తున్నారన్నారు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజీబిజీ అని ఆయన పేరే బిజేంద్రారెడ్డి అని అన్నం తినడం మానేసి ఇసుక ఎర్ర మట్టి అక్రమ బియ్యంతో బిజీగా ఉన్నారన్నారు నంద్యాలఎమ్మెల్యే సండే ఎమ్మెల్యేగా ఉన్నారని పాణ్యం ఎమ్మెల్యే జగన్నాథ గుట్టనే మింగేసారని డోన్ ఎమ్మెల్యే మంత్రి పిట్టకథల మంత్రిగా పేరు సంపాదించారని అలాగే శ్రీశైలం బనగానపల్లి నందికొట్కూర్ ఎంత అవినీతి చేసిన వీరిని మార్చే ధైర్యం జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు. స్వర్ణ యుగం లాంటి పాలన కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని నారా చంద్రబాబు నాయుడు తెలిపారు అంతకుముందు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ప్రసంగించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ మాజీ మంత్రి ఫరూక్ పులివెందల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి భూమా విద్యాత రెడ్డి భార్గవరామ్ మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఎమ్మెల్సీ రామచంద్రయ్య బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ప్రభాకర్ చౌదరి ,ఉక్కు ప్రవీణ్ రెడ్డి, గౌరు వెంకటరెడ్డి సోమిశెట్టి వెంకటేశ్వర్లు హైకోర్టు న్యాయవాది నంద్యాల టిడిపి పార్లమెంటు నాయకులు గోగి శెట్టి నరసింహారావు, జనసేన నాయకుడు సురేషు మైలేరి మల్లయ్య, టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. చంద్రబాబు వరాల జల్లు

రాష్ట్రంలో టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టబోయే అభివృద్ధిని పనులను గురించి ఆయన వివరించారు. సిద్దాపురం, మిడుతూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేస్తామని, బనగానపల్లె కోయిలకుంట్ల బైపాస్ రోడ్డు పనులను పూర్తి చేస్తామని, జోలదరాసి రిజర్వాయర్ని పూర్తి చేస్తామని, కర్నూలు ఇండస్ట్రియల్ కారిడార్ గా అభివృద్ధి చేస్తామని, కర్నూలుకు హైకోర్టు బెంచి తీసుకొని వస్తామని, హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేస్తామని, గాలేరు నగరి, ఆర్టీ. ఎస్ కుడి కాలువ ,హెచ్ ఎల్ సి ఆధునికరణ, వుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీలను తీసుకొని వస్తామని, నిరుద్యోగ సమస్య నివారణకు మెగా డీఎస్సీ తో పాటు, ఖాళీగా ఉన్న ఉద్యోగాలంటే భర్తీ చేస్తామని ప్రజల హర్షద్వానాల మధ్య మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జిల్లాలోనిఎమ్మెల్యేలు ప్రజాసేవను మరిచి అధికార దాహంతో వ్యవహరిస్తున్నారన్నారు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే బిజీబిజీ అని ఆయన పేరే బిజేంద్రారెడ్డి అని అన్నం తినడం మానేసి ఇసుక ఎర్ర మట్టి అక్రమ బియ్యంతో బిజీగా ఉన్నారన్నారు. నంద్యాలఎమ్మెల్యే సండే ఎమ్మెల్యేగా ఉన్నారని పాణ్యం ఎమ్మెల్యే జగన్నాథ గుట్టనే మింగేసారని డోన్ ఎమ్మెల్యే మంత్రి పిట్టకథల మంత్రిగా పేరు సంపాదించారని అలాగే శ్రీశైలం బనగానపల్లి నందికొట్కూర్ ఎంత అవినీతి చేసిన వీరిని మార్చే ధైర్యం జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు. స్వర్ణ యుగం లాంటి పాలన కావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని నారా చంద్రబాబు నాయుడు తెలిపారు అంతకుముందు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ప్రసంగించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ మాజీ మంత్రి ఫరూక్ పులివెందల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి భూమా విద్యాత రెడ్డి భార్గవరామ్ మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఎమ్మెల్సీ రామచంద్రయ్య బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ప్రభాకర్ చౌదరి ,ఉక్కు ప్రవీణ్ రెడ్డి, గౌరు వెంకటరెడ్డి సోమిశెట్టి వెంకటేశ్వర్లు హైకోర్టు న్యాయవాది నంద్యాల టిడిపి పార్లమెంటు నాయకులు గోగి శెట్టి నరసింహారావు, జనసేన నాయకుడు సురేషు మైలేరి మల్లయ్య, టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన తహశీల్దార్


కొమరోలు,

ప్రకాశం జిల్లా కొమరోలు మండలంలోని తాటిచెర్ల మోటు దద్దవాడ గ్రామపంచాయతీలోని పలు పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ రమాదేవి, ఎస్ఐ సుబ్బరాజులు పరిశీలించారు. మంగళవారం పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన తహశీల్దార్ రమాదేవి 2024 ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ముందస్తుగా పోలింగ్ కేంద్రాలు పరిశీలించామని అన్నారు. సమస్యాత్మకమైన ప్రాంతాలు తదితర అంశాలపై ఎన్నికల అధికారులకు నివేదిక ఇస్తున్నామని అన్నారు.

## మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలంటూ వినతిపత్రం

గిద్దలూరు,

ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలో గత కొద్ది రోజులుగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరసన దీక్షలకు భారతీయ జనతా పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. వారి డిమాండ్లు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు నగర పంచాయతీ కమిషనర్ రామకృష్ణయ్య కు వినతి పత్రాన్ని సమర్పించారు. పట్టణంలో పారిశుద్ధ్యం లోపించిందని మున్సిపల్ కార్మికులు అడిగిన డిమాండ్లు నెరవేర్చాలని బిజెపి నాయకులు కోరారు.



# ఆత్మవిమ్మర్శల జోలికి వెళ్లని బిఆర్ఎస్

**- ఓడిన నేతలపైనే నెపం నెట్టే యత్నాలు - బిఆర్ఎస్‌లో అప్పడే అసహనం**

**- మార్పు కోసం ఇప్పటి నుంచే యత్నాలు - బిజెపితో కలస్తే కాంగ్రెస్‌ను పడగొట్టవచ్చన్న దురాలోచన?**

హైదరాబాద్,జనవరి9 :

లోక్‌సభ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాల్లోనూ మార్పు వస్తుందని బీఆర్ఎస్ నేతల ఆలోచనగా ఉంది. బొటాబొటి మెజార్టీతో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కూల్చేయడం సులవుని నమ్ముతున్నారు. అయితే అలాంటి ఉద్దేశం తమకు లేదంటూనే ..అధికార పార్టీ మెజారిటీకి అవసరమైన నాలుగు సీట్లే అదనంగా ఉన్నాయని ఆ పార్టీ నేతలు పదేపదే చెబుతున్నారు. ముఖ్యంగా కెటిఆర్ తన పార్టీ సమీక్షల్లో ఇదే ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కాలేదు. ప్రస్తుత ప్రభుత్వానికి వంద రోజుల సమయం ఇస్తామని, వారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే అప్పుడు ప్రజల పక్షాన పోరాడుతామని అంటున్నారు. నిజానికి కెటిఆర్ అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. గతంలో కాంగ్రెస్, టిడిపి, సిపిఐ ఎమ్మెల్యేలను గంపగుత్తగా తీసుకుని బలపడ్డామని భావించారు. అలాగే కాంగ్రెస్‌ను పడగొట్టేందుకు బిజెపి సహకారంతో ముందుకు వెళ్లాలన్న వ్యూహంలో ఉన్నట్లు తాజా పరిణామాలు, వ్యాఖ్యలు గుర్తు చేస్తున్నాయి. ఇదే సమయంలో రెండుపార్టీలు

కలిసి మెజార్టీ సీట్లు సాధిస్తే రాజకీయం మారుతుందనే అంచనాలు వేస్తున్నారు. బీజేపీ గత రాజకీయ వ్యూహాల్ని ఓ సారి గుర్తు చేసుకుంటే సరిపోతుంది. మహారాష్ట్రలో, కర్ణాటకలోనే కాదు.. గతంలో అనేక ప్రభుత్వాలను బీజేపీ సులువుగా పడగొట్టేసింది. అందుకోసం.. బీజేపీ సరైన సమయం కోసం చూసింది. ఆ సరైన సమయం ఏమిటంటే.. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంపై అసంతృప్తిగా ఉన్న ఎమ్మెల్యేలను లాక్కోవడం మాత్రమే. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పది సీట్లు గెలవకపోతే కాంగ్రెస్ పై ప్రజల్లో భరోసా లేదన్న ప్రచారం చేయొచ్చన్నది కూడా వ్యూహంలో భాగంగా ఉంది. అలాంటప్పుడే ఆపరేషన్ కమల్ ప్రారంభం అవుతుంది. బీఆర్ఎస్ ఇందుకు సహకరిస్తుంది. ఎందుకంటే ఈ రెండు పార్టీలకు కలసి 47 సీట్లు ఉన్నాయి. కేవలం 13 సీట్లు మాత్రమే తక్కువగా ఉన్నాయి. అందులో ఓ ఏడు సీట్లు మజ్లిస్ ఇవ్వొచ్చు. ఖచ్చితంగా ఇదే జరగాలని, జరిగేలా చూడాని బీఆర్ఎస్ కోరుకుంటోంది. ఒకవేళ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కనీస సీట్లు సాధించలేకపోతే...బీఆర్ఎస్ నైతికంగా అప్పటికే బలహీనపడుతుంది. ఆ పార్టీ నేతల వలసల్ని ఆపడం తేలిక కాగలదు. బీజేపీ మిగతా పని పూర్తి చేసి.. కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా మారుతుంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్, బీజేపీ అన్నట్లుగా వాతావరణం మార్చుకుంటుంది. ఈ రెండు పార్టీల ముఖాముఖి పోరులో.. బీజేపీ లాభపడాలని చూస్తుంది. అయితే రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. ఎదురు తిరగనూ వచ్చు. బిఆ÷-ఎస్‌ను నమ్మితే మాత్రం బిజెపికి వచ్చే లాభం ఉండకపోవచ్చు. ఇదిలావుంటే బీఆర్ఎస్ అధికారం కోల్పోయి నెలరోజులు గడుస్తున్నా.. ఓటమికి కారణాలపై పార్టీ పోస్టుమార్టం చేసుకోవడం లేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ లో గెలిచినా.. కామారెడ్డిలో ఓటమి పాలయ్యారు. ఇందుకు కారణాలేంటి..? అధినేతే ఎందుకు ఓడినట్టు అనే విశ్లేషణను కామారెడ్డి వెళ్లి నిర్వహించలేదు. ఆ సెగ్మెంట్ నేతలతో హైదరాబాద్‌లో కూడా చర్చించలేదు. మంత్రులు, కీలక నేతలు ఓటమి పాలయ్యారు. ఆ ఓటమి వెనుక కారణమేంటన్నదీ విశ్లేషించుకోలేదు. అవన్నీ పక్కన పెట్టి.. లోక్‌సభ ఎన్నికలకు రెడీ అవుతుండటం చర్చనీయాంశమైంది. ఆ సమావేశాల్లో కూడా ఓటమికి కారణాలను మాజీ ఎమ్మెల్యేలపైకి నెట్టేస్తుండటం విమర్శలకు తావిస్తోంది. బీఆర్ఎస్ అధికారం కోల్పోవడానికి కారణం మేమెలా అవుతామని ఓటమి చెందిన నేతలు విమర్శలు చేస్తున్నారు. గెలిస్తే తమ ఖాతాలో వేసుకోవడం, ఓడితే మాపై నెట్టడం ఎంతవరకు సమంజసమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితలకు బాధ్యత లేదా అన్న నిరసన స్వరాలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిదే గులాబీ దళంలో హాట్ టాపిక్ గా మారింది. ధరణి, దళితబంధు, నియంతృత్వ విధానాలు పార్టీ ఓటమికి కారణం కాదా..? అని మాట్లాడుతున్నారు. ఎమ్మెల్సీ కవిత అవినీతి వ్యవహారంపైనా చర్చించుకుంటున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు.. ప్రజల్లో అప్రతిష్ట తెచ్చిపెట్టిన తీరు కూడా ఈ సందర్భంగా చర్చనీయాంశమవుతోంది. కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు వ్యవహరించిన తీరును కూడా చర్చిస్తున్నారు. ఇంటెలిజెన్స్ రిపోర్టులను పక్కన పెట్టి మహాద్భుతం జరుగుతుందని, ఫలితాల మరుసటి రోజు వరకు చేసిన ట్వీట్లు కూడా ఈ సందర్భంగా చర్చకు వస్తున్నాయి. ఎందుకు వ్యతిరేకత ఏర్పడిందో అర్థం చేసుకోకుండా తప్పును తమపైకి నెట్టేయడం ఎందుకని ఫైర్ అవుతున్నారు. ప్రచార సభల్లో కేసీఆర్ కూడా తనను చూసే ఓటేయాలని పిలుపునిచ్చారు. పైగా కేసీఆరే స్వయంగా రంగంలోకి దిగిన కామారెడ్డిలోనూ ట్రయాంగిల్ ÷ట్ లో ఆయనకే ఓటమి తప్పలేదు. ఇది కేసీఆర్ పాలనకు వచ్చిన ఫలితమని విశ్లేషణలు వచ్చినా, తమపై రిమార్క్ రావడాన్ని అగ్రనేతలు ఇష్టపడడం లేదు. ఓడిన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులపైనే నెపం నెట్టేస్తున్నారని నేతలు ఆవేదనతో ఉన్నారు.

